రాగం: ఆనందభైరవి

తాళం: ఆది

కంటి శుక్రవారము గడియలేడింట

అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని

1. సొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోణముగట్టి

కమ్మని కదంబము కప్పు పన్నీరు

చెమ్మతోన వేష్టువలు రొమ్ముతల మొలచుట్టి

తుమ్మెద మైచాయతోన నెమ్మదినుండేస్వామిని

2. పచ్చ కప్పురమె నూరి పసిడిగిన్నెల నించి

తెచ్చి శిరసాదిగ దిగనలది

అచ్చెరపడి చూడ అందరి కన్నులకింపై

నిచ్చమల్లె పూవువలె నిటుతానుండేస్వామిని

3. తట్టు పునుగె కూరిచి చట్టలు చేరిచి నిప్పు

పట్టి కరగించి వెండిపళ్యాలనించి

దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది

బిట్టు వేడుక మురియుచుండే బిత్తరిస్వామిని